25-09-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - అనంతమైన స్కాలర్షిప్ ను తీసుకోవాలనుకుంటే ఈ అభ్యాసము చేయండి - ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ గుర్తుకు రాకూడదు"

ప్రశ్న:- తండ్రికి చెందినవారిగా అయిన తర్వాత కూడా ఒకవేళ సంతోషము ఉండకపోతే, దానికి కారణము ఏమిటి?

జవాబు:- 1. బుద్ధిలో పూర్తి జ్ఞానము ఉండటం లేదు, 2. తండ్రిని యథార్థ రీతిగా స్మృతి చేయటం లేదు. స్మృతి చేయని కారణముగా మాయ మోసగిస్తుంది, అందుకే సంతోషము ఉండదు. పిల్లలైన మీ బుద్ధిలో - తండ్రి మమ్మల్ని విశ్వాధిపతులుగా చేస్తున్నారు అన్న నషా ఉన్నట్లయితే సదా ఉల్లాసము మరియు సంతోషము ఉంటుంది. తండ్రి ఇచ్చే వారసత్వమేదైతే ఉందో - పవిత్రత, సుఖము మరియు శాంతి, వాటిలో నిండుగా అయినట్లయితే సంతోషము ఉంటుంది.

ఓం శాంతి. ఓం శాంతి అర్థమైతే పిల్లలకు బాగా తెలుసు - నేను ఆత్మను, ఇది నా శరీరము. ఇది బాగా గుర్తుంచుకోండి. భగవంతుడు అనగా ఆత్మల తండ్రి మనల్ని చదివిస్తున్నారు. ఇది ఎప్పుడైనా విన్నారా? వారేమో శ్రీకృష్ణుడు చదివిస్తారు అని భావిస్తారు కానీ అతనికి అయితే నామ-రూపాలు ఉన్నాయి కదా. ఇక్కడ చదివించేవారు నిరాకారుడైన తండ్రి. ఆత్మ వింటుంది మరియు పరమాత్మ వినిపిస్తారు. ఇది కొత్త విషయం కదా. వినాశనమైతే జరిగేదే ఉంది కదా. ఒకటేమో వినాశ కాలే విపరీత బుద్ధి, ఇంకొకటి వినాశ కాలే ప్రీతి బుద్ధి. ఈశ్వరుడు సర్వవ్యాపి అని, రాయి-రప్పల్లో ఉన్నారని అని ఇంతకుముందు మీరు కూడా అనేవారు. ఈ విషయాలన్నింటినీ బాగా అర్థం చేసుకోవాలి. ఆత్మ అవినాశీ అని, శరీరము వినాశీ అని అర్థం చేయించారు. ఆత్మ ఎప్పుడూ తరగదు, పెరగదు. అది చాలా చిన్న ఆత్మ, ఇంత చిన్న ఆత్మయే 84 జన్మలు తీసుకుని మొత్తం పాత్రనంతా అభినయిస్తుంది. ఆత్మ శరీరాన్ని నడిపిస్తుంది. ఉన్నతోన్నతుడైన తండ్రి చదివిస్తారు కావున తప్పకుండా పదవి కూడా ఉన్నతమైనదే లభిస్తుంది. ఆత్మయే చదువుకుని పదవిని పొందుతుంది. ఆత్మ చూడటానికేమీ కనిపించదు. ఆత్మ ఎలా వస్తుంది, ఎక్కడి నుండి బయటకు వెళ్తుంది అని చూడటానికి ఎంతగానో ప్రయత్నిస్తారు, కానీ ఏమీ తెలియదు. ఒకవేళ ఎవరైనా చూసినా కూడా అర్థం చేసుకోలేరు. ఆత్మయే శరీరములో నివసిస్తుంది అని ఇక్కడ మీరు అర్థం చేసుకున్నారు. ఆత్మ పేరు, శరీరము పేరు. ఆత్మ చిన్నగా, పెద్దగా అవ్వదు. శరీరమే చిన్న నుండి పెద్దగా అవుతుంది. ఆత్మయే పతితముగా మరియు పావనముగా అవుతుంది. ఆత్మయే తండ్రిని పిలుస్తుంది - పతిత ఆత్మలను పావనముగా తయారుచేసే బాబా రండి అని. ఇది కూడా అర్థం చేయించారు - ఆత్మలందరూ వధువులు (సీతలు) మరియు వారు రాముడు, వరుడు, వారు ఒక్కరే. వాళ్ళు అయితే అందరినీ వరుడు అనే అనేస్తారు. ఇప్పుడు వరుడు అందరిలోకి ప్రవేశించడమనేది అయితే జరగదు. బుద్ధిలో ఈ తలక్రిందుల జ్ఞానము ఉన్న కారణముగానే కిందకు పడిపోతూ వచ్చారు ఎందుకంటే ఎంతో గ్లాని చేస్తారు, పాపాలు చేస్తారు, అప్రతిష్టపాలు చేస్తారు. తండ్రిని చాలా ఎక్కువ నిందించారు. పిల్లలు ఎప్పుడైనా తండ్రి గ్లానిని చేస్తారా! కానీ ఈ రోజుల్లో పాడైపోతూ ఉంటారు కావున తండ్రిని కూడా నిందించడం మొదలుపెడతారు. వీరు అనంతమైన తండ్రి. బాబా, మీరు కూర్మావతారము, మత్స్యావతారము అంటూ ఆత్మయే అనంతమైన తండ్రిని గ్లాని చేస్తుంది. శ్రీకృష్ణుడిని కూడా - రాణులను ఎత్తుకుపోయారని, అది చేసారు, ఇది చేసారు అని, వెన్న దొంగిలించారు అని గ్లాని చేసారు. ఇప్పుడు వారికి వెన్న మొదలైనవి దొంగిలించవలసిన అవసరం ఏముంది. ఎంత తమోప్రధాన బుద్ధి కలవారిగా అయిపోయారు. తండ్రి అంటారు, నేను వచ్చి మిమ్మల్ని పావనముగా తయారుచేసేందుకు చాలా సహజమైన యుక్తిని తెలియజేస్తాను. తండ్రే పతిత-పావనుడు, సర్వశక్తివంతుడు, అథారిటీ. ఏ విధంగా సాధు-సన్యాసులు మొదలైనవారు ఎవరైతే ఉన్నారో, వారిని శాస్త్రాల అథారిటీ అని అంటారు. శంకరాచార్యుడిని కూడా వేద-శాస్త్రాలు మొదలైనవాటికి అథారిటీ అని అంటారు, అతనికి ఎంతగా ఆడంబరము చూపిస్తారు. శివాచార్యునికైతే ఎటువంటి ఆడంబరమూ లేదు, వీరి వెనుక అనుచరుల గుంపు ఏదీ లేదు. వీరు కూర్చుని సర్వ వేద-శాస్త్రాల సారాన్ని వినిపిస్తారు. ఒకవేళ శివబాబా తమ ఆడంబరాన్ని చూపించినట్లయితే మొదట ఇతని (బ్రహ్మ) యొక్క ఆడంబరము కూడా కావాలి. కానీ అలా లేదు. తండ్రి అంటారు, నేనైతే పిల్లలైన మీకు సేవకుడిని. తండ్రి ఇతనిలోకి ప్రవేశించి పిల్లలకు అర్థం చేయిస్తున్నారు - పిల్లలూ, మీరు పతితులుగా అయిపోయారు, మీరు పావనులుగా అయి మళ్ళీ 84 జన్మల తర్వాత పతితులుగా అయిపోయారు. వీరి చరిత్ర, భౌగోళికములే మళ్ళీ రిపీట్ అవుతాయి. వీరే 84 జన్మలను అనుభవించారు. మళ్ళీ వీరికే సతోప్రధానముగా అయ్యేందుకు యుక్తిని తెలియజేస్తారు. తండ్రే సర్వశక్తివంతుడు. బ్రహ్మ ద్వారా సర్వ వేద-శాస్త్రాల సారాన్ని అర్థం

చేయిస్తారు. చిత్రాలలో బ్రహ్మ చేతిలో శాస్త్రాలను చూపిస్తారు. కానీ వాస్తవానికి శాస్త్రాలు మొదలైనవాటి విషయమేదీ లేదు. బాబా వద్దా శాస్త్రాలు లేవు, అలాగే వీరి వద్దా శాస్త్రాలు లేవు, అలాగే మీ వద్ద కూడా శాస్త్రాలు లేవు. వీరైతే మీకు నిత్యమూ కొత్త-కొత్త విషయాలను వినిపిస్తూ ఉంటారు. అవన్నీ భక్తి మార్గపు శాస్త్రాలే అనైతే మీకు తెలుసు. నేను ఏమైనా శాస్త్రాలను వినిపిస్తానా. నేనైతే మీకు నోటి ద్వారా వినిపిస్తాను, మీకు రాజయోగాన్ని నేర్పిస్తాను, దీనికి మళ్ళీ భక్తి మార్గములో గీత అన్న పేరును పెట్టారు. నా వద్ద లేక మీ వద్ద గీత మొదలైనవేవైనా ఉన్నాయా? ఇది చదువు. చదువులో అధ్యాయాలు, శ్లోకాలు మొదలైనవేమైనా ఉంటాయా. నేను పిల్లలైన మిమ్మల్ని చదివిస్తాను, ఇదే విధంగా కల్ప-కల్పమూ చదివిస్తూ ఉంటాను. ఎంత సహజమైన విషయాన్ని అర్థం చేయిస్తాను - స్వయాన్ని ఆత్మగా భావించండి. ఈ శరీరమైతే మట్టిగా అయిపోతుంది. ఆత్మ అవినాశీ, శరీరమైతే ఘుడియ-ఘుడియ కాలిపోతూ ఉంటుంది. ఆత్మ ఒక శరీరాన్ని వదిలి ఇంకొకటి తీసుకుంటుంది.

తండ్రి అంటారు, నేనైతే ఒకేసారి వస్తాను. శివరాత్రిని కూడా జరుపుకుంటారు. వాస్తవానికి శివజయంతి అని ఉండాలి. కానీ జయంతి అని అన్నట్లయితే మాత గర్భము నుండి జన్మ తీసుకున్నట్లవుతుంది, అందుకే శివరాత్రి అని అంటారు. ద్వాపర, కలియుగాల రాత్రిలో నన్ను వెతుకుతారు. నన్ను సర్వవ్యాపి అని అంటారు, మరి అలాంటప్పుడు నేను మీలో కూడా ఉన్నట్లు కదా, మరి ఎందుకు భ్రమిస్తున్నారు! పూర్తిగా దేవతల నుండి ఆసురీ సాంప్రదాయులుగా అయిపోతారు. దేవతలు ఎప్పుడైనా మద్యం తాగుతారా? ఆ ఆత్మలే మళ్ళీ దిగజారిపోయినప్పుడు మద్యం మొదలైనవి తాగడం మొదలుపెట్టారు. తండ్రి అంటారు, ఇప్పుడు ఈ పాత ప్రపంచపు వినాశనం కూడా తప్పకుండా జరగనున్నది. పాత ప్రపంచములో అనేక ధర్మాలు ఉన్నాయి, కొత్త ప్రపంచములో ఒకే ధర్మము ఉంది. ఒక్క ధర్మము నుండి అనేక ధర్మాలు వచ్చాయి, మళ్ళీ ఆ ఒక్కటి తప్పకుండా రానున్నది. మనుష్యులైతే కలియుగానికి ఇప్పుడింకా 40,000 సంవత్సరాలు ఉన్నాయి అని అనేస్తారు, దీనిని ఘోర అంధకారము అని అంటారు. జ్ఞాన సూర్యుడు ఉదయించడముతో అజ్ఞానాంధకారము వినాశనమయ్యింది. మనుష్యులలో ఎంతో అజ్ఞానము ఉంది. జ్ఞాన సూర్యుడు, జ్ఞాన సాగరుడు అయిన తండ్రి వచ్చినప్పుడు మీ భక్తి మార్గపు అజ్ఞానము తొలగిపోతుంది. మీరు తండ్రిని స్మృతి చేస్తూ, చేస్తూ పవిత్రముగా అయిపోతారు, మలినాలు తొలగిపోతాయి, ఇది యోగాగ్ని. కామాగ్ని నల్లగా చేస్తుంది. యోగాగ్ని అనగా శివబాబా స్మృతి తెల్లగా చేస్తుంది. శ్రీకృష్ణుడికి శ్యామసుందరుడు అన్న పేరును కూడా పెట్టారు. కానీ దాని అర్థాన్ని అర్థం చేసుకోరు. తండ్రి వచ్చి అర్థాన్ని వివరిస్తారు. మొట్టమొదట సత్యయుగములో ఎంత సుందరముగా ఉండేవారు. ఆత్మ పవిత్రముగా, సుందరముగా ఉంటే శరీరము కూడా పవిత్రమైనది, సుందరమైనది తీసుకుంటుంది. అక్కడ ధనము, సంపద ఎంతగా ఉంటుంది, అంతా కొత్తగా ఉంటుంది. కొత్త ధరణి మళ్ళీ పాతగా అవుతుంది. ఇప్పుడు ఈ పాత ప్రపంచము యొక్క వినాశనం తప్పకుండా జరగనున్నది. చాలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మేము మా కులాన్ని వినాశనము చేసుకుంటున్నాము అని విదేశీయులు ఎంతగా భావిస్తారో, అంతగా భారతవాసులు భావించరు. ఎవరో ప్రేరేపిస్తున్నారు, సైన్స్ ద్వారా మేము మా వినాశనాన్నే తెచ్చుకుంటున్నాము అని భావిస్తారు. క్రైస్టుకు 3000 సంవత్సరాల పూర్వము ప్యారడైజ్ ఉండేది అని కూడా భావిస్తారు. ఈ దేవీ-దేవతల రాజ్యమే ఉండేది. భారత్ యే ప్రాచీనముగా ఉండేది. ఈ రాజయోగముతో లక్ష్మీ-నారాయణులు ఈ విధంగా అయ్యారు. ఆ రాజయోగాన్ని మళ్ళీ తండ్రే నేర్పించగలరు. దానిని సన్యాసులు నేర్పించలేరు. ఈ రోజుల్లో ఎంతగా మోసము జరుగుతూ ఉంటుంది. విదేశాలకు వెళ్ళి, మేము భారత్ యొక్క ప్రాచీన యోగాన్ని నేర్పిస్తాము అని అంటారు, మళ్ళీ ఇంకొక వైపు గుడ్లు తినండి, మద్యము మొదలైనవి తాగితే తాగండి, ఏమైనా చేయండి అని అంటారు, ఇప్పుడు అలాంటివారు రాజయోగాన్ని ఎలా నేర్పించగలరు, మనుష్యులను దేవతలుగా ఎలా తయారుచేస్తారు. తండ్రి అర్థం చేయిస్తున్నారు - ఆత్మ ఎంత ఉన్నతమైనది, మళ్ళీ పునర్జన్మలను తీసుకుంటూ, తీసుకుంటూ సతోప్రధానము నుండి తమోప్రధానముగా అయిపోతుంది. ఇప్పుడు మీరు మళ్ళీ స్వర్గ స్థాపనను చేస్తున్నారు. అక్కడ వేరే ఏ ధర్మమూ ఉండనే ఉండదు. ఇప్పుడు తండ్రి అంటారు, నరకము యొక్క వినాశనమైతే తప్పకుండా జరగనున్నది. ఇక్కడి వరకూ ఎవరైతే వచ్చారో, వారు మళ్ళీ స్వర్గములోకి తప్పకుండా వెళ్తారు. శివబాబా జ్ఞానాన్ని కొద్దిగా విన్నా స్వర్గములోకి తప్పకుండా వెళ్తారు. ఆపై ఎంతగా చదువుకుంటారో, తండ్రిని స్మృతి చేస్తారో, అంతగా ఉన్నత పదవిని పొందుతారు. ఇప్పుడు వినాశన కాలమైతే అందరి కోసమూ ఉంది. వినాశన కాలములో ప్రీతి బుద్ధి కలవారు ఎవరైతే ఉన్నారో, ఎవరైతే ఒక్క తండ్రిని తప్ప ఇంకెవ్వరినీ స్మృతి చేయరో, వారే ఉన్నత పదవిని పొందుతారు. దీనిని అనంతమైన స్కాలర్షిప్ అని అంటారు, ఇందులో రేస్ చేయాలి. ఇది ఈశ్వరీయ లాటరీ. ఒకటేమో స్మృతి, ఇంకొకటి దైవీ గుణాలను ధారణ చేయాలి, అంతేకాక రాజా, రాణులుగా అవ్వాలంటే ప్రజలను కూడా తయారుచేసుకోవాలి. కొందరు చాలామంది ప్రజలను తయారుచేసుకుంటారు, కొందరు తక్కువమందిని తయారుచేసుకుంటారు. ప్రజలు సేవ ద్వారా తయారవుతారు.

మ్యూజియం, ప్రదర్శనీ మొదలైనవాటిలో ఎంతోమంది ప్రజలు తయారవుతారు. ఈ సమయములో మీరు చదువుకుంటున్నారు, ఆ తర్వాత సూర్యవంశ, చంద్రవంశ రాజ్యవంశములోకి వెళ్ళిపోతారు. ఇది బ్రాహ్మణులైన మీ కులము. తండ్రి బ్రాహ్మణ కులాన్ని దత్తత తీసుకుని వారిని చదివిస్తారు. తండ్రి అంటారు, నేను ఒక కులాన్ని మరియు రెండు వంశాలను తయారుచేస్తాను. సూర్యవంశీ మహారాజా, మహారాణులు, చంద్రవంశీ రాజా, రాణులు. వారిని డబుల్ కిరీటధారులు అని అంటారు. ఆ తర్వాత ఎప్పుడైతే వికారీ రాజులు ఉంటారో, వారికి ప్రకాశ కిరీటము ఉండదు. ఆ ద్వికిరీటధారుల మందిరాలను తయారుచేసి వారిని పూజిస్తారు. పవిత్రుల ముందు తల వంచి నమస్కరిస్తారు. సత్యయుగములో ఈ విషయాలేవీ ఉండవు. అది ఉన్నదే పావన ప్రపంచము, అక్కడ పతితులు ఉండరు. దానిని సుఖధామము, నిర్వికారీ ప్రపంచము అని అంటారు. దీనిని వికారీ ప్రపంచము అని అంటారు. ఇందులో ఒక్కరు కూడా పావనులుగా లేరు. సన్యాసులు ఇళ్ళు, వాకిళ్ళను వదిలి పారిపోతారు, గోపీచంద్ రాజు ఉదాహరణ కూడా ఉంది కదా. మనుష్యులు ఎవరూ ఒకరికొకరు సద్గతిని ఇవ్వలేరని మీకు తెలుసు. సర్వుల సద్గతిదాతను నేనే. నేను వచ్చి అందరినీ పావనంగా తయారుచేస్తాను. ఒకరేమో పవిత్రముగా అయి శాంతిధామములోకి వెళ్ళిపోతారు మరియు ఇంకొకరు పవిత్రముగా అయి సుఖధామములోకి వెళ్తారు. ఇది అపవిత్ర దుఃఖధామము. సత్యయుగములో రోగాలు మొదలైనవేవీ ఉండవు. మీరు ఆ సుఖధామానికి యజమానులుగా ఉండేవారు, మళ్ళీ రావణ రాజ్యములో దుఃఖధామానికి యజమానులుగా అయ్యారు. తండ్రి అంటారు, కల్ప-కల్పమూ మీరు నా శ్రీమతముపై స్వర్గ స్థాపన చేస్తారు, కొత్త ప్రపంచపు రాజ్యాన్ని తీసుకుంటారు, మళ్ళీ పతితులుగా, నరకవాసులుగా అయిపోతారు. దేవతలే మళ్ళీ వికారులుగా అయిపోతారు, వామ మార్గములోకి పడిపోతారు.

మధురాతి మధురమైన పిల్లలకు తండ్రి వచ్చి తమ పరిచయాన్ని ఇచ్చారు - నేను ఒకేసారి పురుషోత్తమ సంగమయుగములో వస్తాను. నేను ప్రతి యుగములోనూ అయితే రాను. కల్పము యొక్క సంగమయుగములోనే వస్తాను, ప్రతి యుగములోనూ రాను. నేను కల్పము యొక్క సంగమయుగములో ఎందుకు వస్తాను? ఎందుకంటే నరకాన్ని స్వర్గముగా తయారుచేస్తాను. ప్రతి 5000 సంవత్సరాల తర్వాత వస్తాను. చాలామంది పిల్లలు ఇలా వ్రాస్తారు - బాబా, మాకు సంతోషము ఉండడం లేదు, ఉత్సాహము ఉండడం లేదు అని. అరే, తండ్రి మిమ్మల్ని విశ్వాధిపతులుగా తయారుచేస్తున్నారు, అటువంటి తండ్రిని స్మృతి చేస్తుంటే మీకు సంతోషము ఉండడం లేదా! మీరు పూర్తిగా స్మృతి చేయడం లేదు, అందుకే సంతోషం నిలవడం లేదు. పతితముగా తయారుచేసే పతిని తలచుకుంటే సంతోషము కలుగుతుంది, మరి డబల్ కిరీటధారులుగా తయారుచేసే తండ్రిని స్మృతి చేస్తుంటే సంతోషము కలగడం లేదా! ఆ తండ్రికి పిల్లలుగా అయ్యారు, అయినా సరే సంతోషము లేదు అని అంటున్నారా! పూర్తి జ్ఞానము బుద్ధిలో లేదు, స్మృతి చేయడం లేదు, అందుకే మాయ మోసగిస్తుంది. పిల్లలకు ఎంత బాగా అర్థం చేయిస్తారు. కల్ప-కల్పమూ అర్థం చేయిస్తారు. ఆత్మలు ఎవరైతే రాతిబుద్ధి కలవారిగా అయిపోయారో, వారిని పారసబుద్ధి కలవారిగా తయారుచేస్తాను. నాలెడ్జ్ ఫుల్ అయిన తండ్రే వచ్చి జ్ఞానాన్ని ఇస్తారు. వారు ప్రతి విషయములోనూ ఫుల్ గా (సంపూర్ణముగా) ఉంటారు. పవిత్రతలోనూ ఫుల్, ప్రేమలోనూ ఫుల్. వారు జ్ఞాన సాగరుడు, సుఖ సాగరుడు, ప్రేమ సాగరుడు కదా. ఇటువంటి తండ్రి నుండి మీకు ఈ వారసత్వము లభిస్తుంది. అలా తయారయ్యేందుకే మీరు ఇక్కడకు వస్తారు. ఇకపోతే ఆ సత్సంగాలు మొదలైనవన్నీ భక్తి మార్గానికి చెందినవే. అందులో లక్ష్యము, ఉద్దేశ్యము ఏమీ లేదు. దీనిని గీతా పాఠశాల అని అంటారు. వేద పాఠశాల అనేది ఉండదు. గీత ద్వారా నరుని నుండి నారాయణునిగా అవుతారు. తప్పకుండా తండ్రే తయారుచేస్తారు కదా. మనుష్యులు మనుష్యులను దేవతలుగా తయారుచేయలేరు. తండ్రి పదే-పదే పిల్లలకు అర్థం చేయిస్తారు - పిల్లలూ, స్వయాన్ని ఆత్మగా భావించండి, మీరు దేహము కాదు. ఆత్మ అంటుంది, నేను ఒక దేహాన్ని వదిలి ఇంకొకటి తీసుకుంటాను. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ విధముగా శివబాబాకు ఎటువంటి ఆడంబరమూ లేదో, సేవకునిగా అయి పిల్లలను చదివించేందుకు వచ్చారో, అలా తండ్రి సమానముగా అథారిటీగా అయి ఉండి కూడా నిరహంకారిగా ఉండాలి. పావనముగా అయి పావనముగా తయారుచేసే సేవను చేయాలి.

2. వినాశన కాల సమయములో ఈశ్వరీయ లాటరీని తీసుకునేందుకు ప్రీతి బుద్ధి కలవారిగా అయి స్మృతిలో ఉండేందుకు మరియు దైవీ గుణాలను ధారణ చేసేందుకు రేస్ చేయాలి.

వరదానము:- శుద్ధ సంకల్పాల ముట్టడి ద్వారా రక్షణను అనుభవము చేసే మరియు చేయించే శక్తిశాలి ఆత్మా భవ

ఎవరైతే దృఢతా శక్తితో సెకండు కంటే తక్కువ సమయములో వ్యర్థాన్ని సమాప్తము చేస్తారో, వారే శక్తిశాలీ ఆత్మలు. శుద్ధ సంకల్పాల శక్తిని గుర్తించండి. ఒక్క శుద్ధమైన మరియు శక్తిశాలి సంకల్పము చాలా అద్భుతాన్ని చెయ్యగలదు. కేవలం దృఢ సంకల్పాన్ని చెయ్యండి, ఆ దృఢత సఫలతను తీసుకువస్తుంది. అందరినీ శుద్ధ సంకల్పాల బంధనములో ఎలా బంధించండి అంటే, ఎలా చుట్టుముట్టండి అంటే, ఎవరైనా కొంచెం బలహీనంగా ఉన్నా కానీ, వారి కోసం కూడా ఈ ముట్టడి ఒక ఛత్రఛాయలా అయిపోవాలి, రక్షణ యొక్క సాధనములా మరియు కోటలా అయిపోవాలి.

స్లోగన్:- అందరికంటే శ్రేష్ఠ భాగ్యము ఎవరిదంటే, ఎవరికైతే డైరెక్టుగా భగవంతుని ద్వారా పాలన, చదువు మరియు శ్రేష్ఠ జీవితము యొక్క శ్రీమతము లభిస్తుందో వారిది.